క్లుప్తంగా

మెస్ బిల్లులను విడుదల చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని జీఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు మెస్ బిల్లులు విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, తరుణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసరాల పంపిణీ



పేదలకు సరకులు పంపిణీ చేస్తున్న పీసీ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్

కడప వైఎస్ఆర్ సర్కిల్: పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం సంతోషకరమని పిసి ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. నగరంలోని ఎస్బిఐ కాలనీలోనే పీస్ ఇంటర్నేషనల్ ఇస్లామిక్ హ స్కూల్లో పేద ముస్లింలకు సరుకులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సంపాదించిన దాంట్లో దానం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో దానం చేస్తే పుణ్య ఫలాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ ఇంటర్నేషనల్ హైస్కూల్ అధినేత సయ్యద్ గౌస్ పీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న వయసు నుంచే అధ్యాత్మిక విద్యా బోధన



చిన్నారులు జయాత్, అబూబకర్‌లను సన్మానిస్తున్న సామాజిక సేవకులు

కడప ఎడ్యుకేషన్: చిన్న వయసు నుంచే అధ్యాత్మిక విద్యా బోధన విద్యార్థులకు ఎంతో అవసరమని జైకె.జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పటాన్ ఖాదర్ బాషా అన్నారు. కడపలోని మట్టి పెద్దపులి వద్దగల తమ కార్యాలయంలో రోజు 20 రకాతుల తారవి నమాజ్ చదివిన చిన్నారులు జయాత్, అబూ బకర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ చిన్న వయసులో తరావి నమాజు చదవడం చాలా గొప్ప విషయం అన్నారు. చిన్నారులకు ఆధ్యాత్మిక పాఠాలు నేర్పితే మంచి గుణవంతులవుతారన్నారు. వాహీద్, సయ్యద్ అబ్దుల్లా, అక్బర్ సలీం, ఖదీర్ పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త



పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న వైద్యులు డాక్టర్ ఆరిఫ్, తదితరులు

కడప ఎడ్యుకేషన్: వేసవిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉంటూ డాక్టర్ల సలహాలను తీసుకోవాలని కొండ పాలకొండయ్య చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కొండా సుబ్బయ్య అన్నారు. రాయల్ రసీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సూచనల పోస్టర్‌ను స్థానిక ఎంఎం హాస్పిటల్ నందు ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ ఆరిఫ్ బుధవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉదయం 11 గంటల తర్వాత పెద్దవారెవరూ బయటకు రాకూడదన్నారు. అత్యవసర పనిమీద బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా గొడుగు తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నారాయణ, సైఫ్‌లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కమలాపురం : కాంగ్రెస్–సీపీఐ– ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కమలాపురం సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర తెలిపారు. తన స్వగ్రామమైన పాడదుర్తిలో ఆయన బుధవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభలో తాను ప్రజాగళం వినిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చంద్రశేఖర్, ఎంవి సుబ్బారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, గుంటి వేణుగోపాల్, వెంకట శివ, బాదుల్లా, గంగా సురేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా రామయ్య తిరునాల

చింతకొమ్మదిన్నె : మండలంలోని బాలుపల్లె సమీపంలో వెలసిన కన్నీటి పల్లి రామయ్య స్వామి తిరునాల బుధవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా ఉగాది మరుసటి రోజు సాగే ఈ తిరునాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

మనిషిని సన్మార్గంలో నడిపించడమే రంజాన్ గొప్పదనం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజద్ భాష



ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రార్థనలు చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: మనుషులను సన్మార్గంలో నడిపించడమే రంజాన్ పండుగ గొప్పదనమని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజద్‌బాషా అన్నారు. స్థానిక 10వ డివిజన్ ఎన్‌జీవో కాలనీలోని బిలాల్ మసీదులో కార్పొరేటర్ మల్లికార్జున ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందు ప్రజల మధ్య సోదరభావం, ఆత్మీయతలను పరిమళింపజేస్తాయన్నారు. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ విశ్వశాంతి కోసం అల్లాహ్‌ను ప్రార్థిస్తారన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు వ్యవస్థాపకులు జాఫర్ హుస్సేన్, అధ్యక్షుడు ఇబ్రహీం, మత పెద్దలు రహంతుల్లా, పీర్‌బాషా, దస్తగిరి, సందానీ, రాయల్ బాబు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: జిల్లాలోని బీసీ హాస్టల్‌లో ట్యూటర్లుగా పనిచేస్తున్న వారికి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ పేర్కొన్నారు. నగరంలోని సిపిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్ నందు విద్యార్థులకు ఉదయం సాయంత్రం సబ్జెక్టు టీచర్లుగా విద్యార్థులకు ట్యూషన్ చెబుతున్న వారికి వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మంజూరు చేయాలని కోరారు.

అభివృద్ధిని చూపిస్తాం రండి

టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డికి డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు, ఇన్‌చార్జులు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కడప నగరంలో తాము చేసిన అభివృద్ధిని చూపేందుకు తాము సిద్ధమని డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ ఎం సుబ్బారెడ్డి, డివిజన్ ఇన్‌చార్జులు కె.రాజశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సుబ్బరాయుడు సవాల్ విసిరారు. స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో . బుధవారం వారు మాట్లాడుతూ కడప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని టీడీపీ అభ్యర్థి మాధవీరెడ్డి చార్జ్‌షీట్ విడుదల చేయడం హాస్యాస్పదమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక రిమ్స్ హాస్పిటల్‌ను సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేశామని, కేన్సర్ హాస్పిటల్, మానసిక వైద్యశాల, కంటి ఆసుపత్రులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్, ఇటీవల ప్రారంభించారన్నారు. ఇవిగాక కడపలో 10 అర్బన్ సెంటర్స్‌ను ఒక్కొక్కటి కోటి రూపాయలతో నిర్మించామన్నారు. దివంగత వైఎస్సార్ ఏసీఏ క్రికెట్ స్టేడియం నిర్మిస్తే, వైఎస్ జగన్ అందులో ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి నైట్ మ్యాచ్‌లు ఆడేందుకు వీలుగా చేశారన్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చివేయడం జరిగిందన్నారు. శ్మశానాలకు ప్రహరీగోడలు నిర్మించి, మౌలిక వసతులు కల్పించామన్నారు. త్రాగు నీటిని అందించేందుకు 11 ఈఎల్ఎస్ఆర్‌లు నిర్మించి, పైపులైన్లు వేశామని, త్వరలో తెలుగుగంగ నుంచి పైపులైన్‌ద్వారా నీటిని తెచ్చి సమస్య తీరుస్తామన్నారు. కడపలో 9 పార్కులు నిర్మించి, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించామన్నారు. మాధవీరెడ్డి సోషల్ మీడియాతో పచ్చి అబద్ధాలు ఆడుతూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించడానికి కమిషన్ తీసుకున్నారని ఆరోపించడం అత్యంత దారుణమన్నారు. కడపలో టీడీపీ పాత్ర శూన్యమన్నారు. ఓటమి భయంతోనే ఆమె ఇలా పచ్చి అబద్ధాలాడుతున్నారని ధ్వజమెత్తారు.

ప్రపంచానికి ముఖ్య ధార్మిక కేంద్రం భారత్



సందేశం ఇస్తున్న పురాణ ప్రవచకులు అన్నాజీ

కడప కల్చరల్: ప్రపంచానికి మన దేశం ముఖ్య ధార్మిక కేంద్రంగా విలసిల్లుతోందని ప్రముఖ పురాణ ప్రవచకులు, పుట్టపర్తికి చెందిన వి.అన్నాజీ అన్నారు. కడప నగరం హౌసింగ్ బోర్డు కాలనీలోని కోదండ రామాలయంలో ఉగాది నుంచి ఈ నెల 19వ తేదీ వరకు సీతారాముల వసంత నవరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజున వక్త అన్నాజీ శ్రీమద్ రామాయణంపై ప్రవచనం చేశారు. భారతదేశం శాంతి కాముక దేశమని, భారతీయులు ఎపుడూ ఎవరిపైనా దండయాత్రలు చేయలేదని, ఉన్నంతలో ఇతర దేశాల వారిని అవసరానికి ఆదుకోవడమే తెలిసిన వారని పేర్కొన్నారు. విదేశీయులెందరో వందలాది సంవత్సరాలు దేశాన్ని ఆక్రమించి ధ్వంసం చేసినా నేటికీ బలంగా నిలిచి ఉండడానికి ఇక్కడి ఆధ్యాత్మిక శక్తే కారణమన్నారు. ఎన్నో దేశాలు రామాయణం విలువ తెలుసుకుని ఆరాధన గ్రంథంగా గౌరవిస్తున్నారని తెలిపారు. ఆలయ ధర్మకర్త డి.వెంకటరెడ్డి, నిర్వాహక కమిటీ సభ్యులు వక్త అన్నాజీని సత్కరించారు.

మసీదులు, ఈద్గాలలో రంజాన్ ప్రార్థనల వేళలు

కడప కల్చరల్ : ముస్లిం సమాజం అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ ప్రార్థనలకు కడప నగరంలోని ఈద్గాలు, మసీదులు సిద్ధమయ్యాయి. ఆయా మసీదులు, ఈద్గాలలో భక్తుల సౌకర్యార్థం ప్రార్థనల వేళలను నిర్ణయించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

మసీదు/ఈద్గా పేరు	ప్రార్థనల సమయం
బొగ్గాదియా మసీదు, బొగ్గాదియా నగర్	6.30
అహ్మదియా మసీదు, లోహియానగర్	6.30
బుఖారియా మసీదు, రవీంద్రనగర్	6.30
అహ్లె హదీస్ ఈద్గా, తురకపల్లె	7.00
సిద్దిఖ్ మసీదు, గరీబ్‌షా వీధి	7.00
ఫైజ్ అబ్రార్ ఈద్గా, జమాల్‌పల్లె	7.00
ఏడురోడ్ల మసీదు, ఏడురోడ్లు	7.00
రిమ్స్ ఈద్గా, రిమ్స్ వద్ద	7.30
అన్వరుల్లా మసీదు, ఏ-1 నగర్	7.30
అబ్దుల్ సత్తార్ మసీదు, బెల్లమండివీధి	8.00
షహమీరియా మసీదు, రవీంద్రనగర్	8.00
నకాష్ మసీదు, నకాష్ వీధి	8.00
హబీబియా మసీదు, బళ్లారిరోడ్డు	8.00
బుర్హనుద్దీన్ మసీదు, చిలకలబావి వీధి	8.00
అబూబకర్ సిద్దిఖ్ మసీదు, నెహ్రూనగర్	8.00
మక్కామసీదు జీటి కాలనీ	8.00
అంజదియా మసీదు, చాంద్‌ఫీరా గుంబద్ దర్గా	8.00
తిమ్మర్‌జీ మసీదు, షాహిపేట	8.00
అబుబకర్ సిద్దిఖ్ మసీదు, నెహ్రూనగర్	8.00
రాజాఖాన్‌భాగ్ మసీదు, మోచంపేట	8.00
ఫరూఖ్ మసీదు, గౌస్‌నగర్	8.00
మునరుల్ హుదా, జమాపల్లె	8.30
అల్ బదర్ మసీదు, శంకరాపురం	8.30
బ్యాంకు మదీనా మసీదు, జెడ్పీ వద్ద	8.30
గౌస్ ఆజం మసీదు, గౌస్‌నగర్	8.30
ఉస్మాన్ మసీదు, సైనిక్ నగర్	8.30
అక్సా మసీదు, నాగరాజుపేట	8.30
మరియం మసీదు, అల్మానగర్	8.30
మజ్జిద్ నబవి, మృత్యుంజయకుంట	9.00
హౌస్ మసీదు, హౌస్ స్ట్రీట్	9.00
అయేషా మసీదు, అయేషానగర్ (బళ్లారిరోడ్డు)	9.00
రోషన్ మున్వర్ మసీదు, జిల్లా కోర్టు ఎదురుగా	9.00
అల్మాస్‌పేట మసీదు, అల్మాస్‌పేట	9.00
యతీంఖాన మసీదు, మద్రాసురోడ్డు	9.00
నాగూర్‌బాష దర్గా మసీదు, వినాయక్ సర్కిల్ వద్ద	9.00
మదార్ మసీదు, తాజ్‌నగర్	9.00
సలీమున్నీసా మసీదు, ట్రంకురోడ్డు	9.00
ఆటోనగర్ మసీదు, ఆటోనగర్	9.00
మదీన మసీదు, ఆర్‌కే నగర్	9.00
బిలాల్ మసీదు, ఎన్జీఓ కాలనీ	9.00
హుసేనియామసీదు, అగాడి వీధి	9.30
హుజురా మసీదు, రవీంద్రనగర్	9.30
జులేఖాబి మసీదు, రమేష్‌హాలు వద్ద	9.30
మక్కా మసీదు, రవీంద్రనగర్	9.30
అక్బర్ మసీదు, వైఎస్సార్ కాలనీ	9.30
ఇనాయత్‌ఖాన్ తాలీం మసీదు, అగాడివీధి	9.30
గఫ్ఫారియా మసీదు, ఏ-1 నగర్	9.30
రఖీబియా మసీదు, మోచంపేట	9.30
ధన్‌మండి మసీదు, జీకేఎం వీధి	9.30
బిలాల్ మసీదు, హోమియోపతి కళాశాల వద్ద	9.30
అమీనియా మసీదు, పెద్దదర్గా వద్ద	9.45
అఫ్రఫియా మసీదు, అఫ్సర్‌ఖాన్ కాలనీ	10.00
అమీనియా ఈద్గా, బిల్టప్	10.00
జుమ్మా మసీదు, వైవీ స్ట్రీట్	10.00
హాజీరా మసీదు, దస్తగీర్ జెండా వీధి	10.00
మహమ్మదీయ మసీదు, రాజారెడ్డివీధి	10.00
రహమనీయా మసీదు, అశోక్‌నగర్	10.00
అబూ హురేరా మసీదు, కో ఆపరేటివ్ కాలనీ	10.00
ఇబ్రహీం ఖలీలుల్లా మసీదు, హబీబుల్లావీధి	10.00
సాబీర మసీదు, బిస్మిల్లానగర్	10.00
గుంతబజారు మసీదు, ఎన్టీఆర్ సర్కిల్	10.30
మద్దెఖాన్ మసీదు, చిలకలబావి వీధి	10.30
యాకుబ్‌సాహెబ్ మసీదుర, మద్రాసురోడ్డు	10.30
మురాదియా షాహి ఈద్గా, దండు	10.45
బహదూర్‌ఖాన్ మసీదు, జీకేఎం స్ట్రీట్	11.00
నూరాని మసీదు, బుచ్చర్‌వీధి	11.00

'చల్ల'ంగా చూడాలి.. గంగమ్మ తల్లీ



విశేష అలంకారంలో గంగమ్మ

కడప కల్చరల్ : కడప నగరం హనుమప్పవీధిలోని నడివీధి గంగమ్మ జాతరను బుధవారం నుంచి నాలుగు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఆ ప్రాంతమంతా వేప మండలు, పూలమాలలతో అలంకరించారు. ఉదయం అమ్మవారిని అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించారు. మహిళలు కుటుంబీకులతో కలిసి చల్ల పాత్రలు తలపై ఉంచుకుని మేళ తాళాల మధ్య ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. అదే ప్రసాదంగా స్వీకరించి ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు గోపాల్‌సింగ్ ఆధ్వర్యంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు తమ పిల్లలను అమ్మవారి వద్ద ఉంచి చల్లగా చూడాలని వేడుకున్నారు.



ఆలయంలో భక్తులు

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నకు ఓటేద్దాం



సీ కొత్తపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి

కమలాపురం : వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం కమలాపురం మండలంలోని రామచంద్రాపురం, కె.కొత్తపల్లె గ్రామాల్లో సర్పంచ్ నాగరత్నమ్మతో కలసి ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఆమె రాకను పురస్కరించుకుని మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు.అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబు చెప్పుకోవడానికి ప్రజలకు ఒక్క మంచి పథకమైనా ప్రవేశ పెట్టారా? అని ప్రశ్నించారు. అదే జగనన్న పేరు చెబితే అమ్మ ఒడి, చేయూత, ఆసరా, చేదోడు, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలెన్నో ఉన్నాయన్నారు. త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, పీపీ క్రిష్ణారెడ్డి, మునీంద్రారెడ్డి, జయ సుబ్బారెడ్డి, బాబు, ఎన్‌సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నిఖిల్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి మంచిని కోరే జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వల్లూరు మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లె గ్రామ పంచాయతీలోని సీ కొత్తపల్లె, లింగాయపల్లె, ఇసుకపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారు రాజోలు వీరారెడ్డితో కలిసి బుధవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు వారికి హారతులిస్తూ స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దే అందుతాయని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గంగయ్య, సుబ్బరాయుడు, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నేతలు అమర్ నాథరెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, కిషోర్ కుమార్, నారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, ఎం కామ్, సుబ్బరాయుడు, పుల్లారెడ్డి, పెదబల్లె ఓబుల్ రెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, చెన్నారెడ్డి, హరి, శివరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.